కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేత సేవెల్లి సంపత్

కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న సేవెల్లి సంపత్

జనగామ చౌరస్తా, జనవరి 3 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను శుక్రవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్, కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సేవెల్లి సంపత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ జిల్లాలో బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని సంపత్‌కు సూచించారు.

సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి : కలెక్టర్

జనగామ చౌరస్తా, జనవరి 3 : ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో వైద్యాధికారులు సమయ పాలన పాటించాలని ఆదేశించారు. వైద్య సేవల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి సబ్ సెంటర్ సిబ్బంది, వైద్యులతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ఎన్‌సీడీ కేసుల్లో స్క్రీనింగ్ పూర్తి చేసి ఈ నెల 25లోపు తుది నివేదిక సమర్పించాలని కోరారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ మల్లికార్జున్‌రావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్‌రావు, ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై రవాణాశాఖ అధికారుల ప్రచారం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 3 : జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని డివిజన్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థులకు జిల్లా రవాణాధికారి జీవీ శ్రీనివాస్ గౌడ్ అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి సంబంధించిన వివరాలను స్కూల్ కరెస్పాండెంట్ గట్టు స్వప్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలపై ఆడియో, వీడియో రూపంలో రహదారి చిహ్నాలు, ట్రాఫిక్ నిబంధనలు వివరించారు. స్కూల్ బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు అటెండెంట్ విధిగా ఉండాలని తెలిపారు. అటెండెంట్, పేరెంట్, విద్యార్థులు రోడ్ దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్లు, హోంగార్డులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

తరిగొప్పుల, జనవరి 3: మండలంలోని వాచ్చతండా పరిధిలోని సోమ్లతండా అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఎంపీడీవో దేవేందర్ రెడ్డి తనిఖీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రంలోని రికార్డులను ఆయన పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ పిల్లల హాజరు శాతం పెంచాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి భూక్యా లింగం, అంగన్‌వాడీ టీచర్ భూక్యా విజయ, కారోబార్ బానోత్ రవి, బానోత్ శీల ఉన్నారు.

రైతులు మధ్య దళారులను ఆశ్రయించొద్దు

పాలకుర్తి, జనవరి 3: రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లోని పలు గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేసిందని విద్యుత్ శాఖ స్టేషన్ ఘన్‌పూర్ డీఈ వై రాంబాబు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. మండలంలోని అయ్యంగారిపల్లికి ఎస్ఎస్-10, లక్ష్మీనారాయణపురానికి ఎస్ఎస్-05, ఎస్ఎస్-05, తీగారానికి ఎస్ఎస్-19, ముత్తారానికి ఎస్ఎస్-03, కొడకండ్ల మండలంలోని ఏడునూతులకు ఎస్ఎస్-70, నీలిబండ తండాకు ఎస్ఎస్-03, సీఎం తండాకు ఎస్ఎస్-01 ట్రాన్స్‌ఫారాలు మంజూరైనట్లు రాంబాబు చెప్పారు. రైతులు ట్రాన్స్‌ఫార్మర్ల కోసం మధ్య దళారులను ఫైరవీకారులను ఆశ్రయించొద్దన్నారు. సమస్యలు ఉంటే నేరుగా విద్యుత్‌అధికారులను లేదా తనను సంప్రదించాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల కోసం ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. ఆయన వెంట ఏఈ ఆవిరినేని రణధీర్‌రావు, జి రాకేశ్ ఉన్నారు.

చేర్యాల మార్కెట్ చైర్‌పర్సన్ శ్వేతకు అస్వస్థత

పుడ్ పాయిజనే కారణమన్న ఆమె భర్త

బచ్చన్నపేట, జనవరి 3 : సిద్దిపేట జిల్లా చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేత శుక్రవారం అస్వస్థతకు గురయ్యారు. మండలంలోని కట్కూర్‌కు చెందిన శ్వేత ఇటీవలే చేర్యాల మార్కెట్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, ఆమె భర్త వెంకటాచారి మాట్లాడుతూ పుడ్ పాయిజన్‌తో గురువారం రాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము వరకు శ్వేత అస్వస్థతకు గురైందని, వెంటనే ఆమెను దవాఖానకు తరలించామని వెల్లడించారు. జనగామలో చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్లామని చెప్పారు. అయితే కొందరు రాజకీయం చేసి వాట్సాప్ గ్రూపుల్లో తప్పుడు ఆరోపణలు చేస్తూ పోస్టు చేశారని ఆరోపించారు. ఆర్థిక విషయాలు, కుటుంబంలో గొడవలని ప్రచారం చేస్తున్నారని వెంకటాచారి పేర్కొన్నారు. పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిందని పోస్టు చేయడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమపై దుష్ప్రచారాలు మానుకోవాలని కోరారు. ఈ మేరకు వెంకటాచారి వీడియో ద్వారా సందేశాన్ని పంపించారు. కుటుంబంలో ఎలాంటి గొడవలు లేవని ఆయన తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE
★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును.
No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

జనగామ చౌరస్తా, జనవరి 3 : చదువుల తల్లి సావిత్రి బాయి పూలే 194వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐద్వా, అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ , ఐద్వా నాయకురాలు వరలక్ష్మి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైసా రాజశేఖర్, గజవెళ్లి ప్రతాప్, గట్టగల్ల సంజీవ, సందెన రవిందర్, సుధాకర్, బొట్ల మహేశ్, నాగేశ్, నీర్మాల భాస్కర్, గువ్వల రవి, కుమార్, సుధాకర్, సోమరాజు, రాము, చరణ్, కట్ట ప్రశాంత్, సురేశ్, రాజశేఖర్, రాజేశ్ పాల్గొన్నారు.

నేడు ఎంఎల్‌హెచ్‌పీ అభ్యర్థుల లిస్టు విడుదల

జనగామ చౌరస్తా, జనవరి 3 : జిల్లాలోని వైద్యారోగ్యశాఖలో ఎంఎల్‌హెచ్‌పీ 9 పోస్టులకు దరఖాస్తు చేసిన అభ్యర్థుల ప్రొవిజనల్ లిస్టును శనివారం విడుదల చేస్తున్నట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ మల్లికార్జున్‌రావు తెలిపారు. జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయం నోటీస్ బోర్డుతో పాటు అధికారిక వెబ్‌సైట్ ఐటీ jangaon.telangana.gov.in లో అభ్యర్థుల జాబితా ప్రదర్శిస్తామని పేర్కొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి

- ఏడాదిలో వెయ్యి మందికిపైగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు
- జనగామ ఎమ్మెల్యే పల్లా


లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, జనవరి 3 (నమస్తే తెలంగాణ) : ఏడాది కాలంలో దాదాపు వెయ్యికి పైగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పేదప్రజలకు అందించానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల విషయంలో ఏ ఒక్కరోజు ఆలస్యం కాకుండా ప్రభుత్వం ద్వారా అందించామని తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతోపాటు సీఎంఆర్ఎఫ్‌లో లబ్ధిదారులకు ఆయన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజల కోసం ఉచితంగా నీలిమ హాస్పిటల్ ద్వారా వందలాది మందికి సేవలందిస్తున్నామని తెలిపారు. ఏడాదిలో మా నాయకులు పార్టీలు మారకుండా విధేయతతో ఉంటూ పనిచేశారని ఆయన గుర్తుచేశారు. జనగామ నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఈ ఏడాదిలో సాగు నీరందాలని, విద్య, వైద్యంలో మంచి ప్రగతిని సాధించాలని ఆకాంక్షించారు. కాల్వలు బాగా లేకపోతే బాగు చేయించుకొని నీళ్లు తెచ్చుకుంటున్నామని వివరించారు. కల్లాల దగ్గరికి అధికారులు రాకపోవడంతో వచ్చేలా పోరాటం చేశామని గుర్తుచేశారు. మున్సిపాలిటీలో నీళ్లు రావడం లేదంటే చీటకోడూరు రిజర్వాయర్ వెంబడి నెలరోజులు శ్రమించి కాల్వలు బాగుచేసే దగ్గర కౌన్సిలర్లు ముందున్నారన్నారు. 2024లో మా బీఆర్ఎస్ నాయకులు అద్భుతమైన పోరాట పటిమతో ప్రజల కోసం పని చేశారని, తాను కూడా ఐకమత్యంతో అలాగే ఉండి అందరితో పని చేస్తానని పల్లా వివరించారు. ఈ ఏడాదిలో కూడా అలాగే ఉండాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. కొంత మంది రాజకీయంగా కేసీఆర్ పెట్టిన భిక్షతో ఎన్నికైన వారు కారు కూతలు కూస్తున్నారు.. అలాంటి వారిని ఎక్కడిక్కడ ఎండగట్టాలని కార్యకర్తలు, నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. జనగామ జిల్లా మొదటి నుంచి ఉద్యమాలకు ఊతంగా ఉందని, ఉద్యమాల్లో పాల్గొన్న వారినే ఎక్కువగా గెలిపించిందన్నారు. ఏడాది కాలంగా నాయకులు కార్యకర్తలు ఏ విధంగా కష్టపడి పనిచేశారో అదే విధంగా ప్రజలకు అండగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.

సీఎంఆర్ఎఫ్‌లో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

నర్మెట : సీఎంఆర్ఎఫ్‌లో మండలంలోని 23 మంది లబ్ధిదారులకు రూ.6,79,000 చెక్కులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. శుక్రవారం జనగామలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటామని, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి నీలిమా ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గద్దల నర్సింగ రావు, మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, మాజీ జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, నాయకులు నీరేటి సుధాకర్, నర్ర వెంకటరమణారెడ్డి, ఇట్టబోయిన రమేష్, నక్కల రవి, గడపురం శశి, పర్షరాములు, మహేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లాకు పార్టీ శ్రేణుల శుభాకాంక్షలు

తరిగొప్పుల : మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం జనగామలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జొన్నగోని సుదర్శన్‌గౌడ్, ముద్దసాని వెంకట్‌రెడ్డి, చందునాయక్, సోషల్ మీడియా కన్వీనర్ కొండకుమార్ ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లాను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరు లింగం సన్మానించారు. వీరి వెంట గ్రామ అధ్యక్షుడు అంకం రాజారాం, యూత్ అధ్యక్షులు మల్యాల సుధీర్ ఉన్నారు.

జీపీ రికార్డులను సక్రమంగా నిర్వహించాలి : డీపీవో

ఆలింపూర్‌లో జీపీ రికార్డులు పరిశీలిస్తున్న స్వరూపారాణి.

బచ్చన్నపేట, జనవరి 3 : గ్రామ పంచాయతీలకు సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉండాలని, ప్రభుత్వ నిధులు దుర్వినియోగ కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి స్వరూపారాణి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆలింపూర్‌లో గ్రామ పంచాయతీ రికార్డులను ఆమె పరిశీలించారు. స్వరూపారాణి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి మంజూరైన గ్రాంట్లు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జనన, మరణాలు, క్యాష్‌బుక్ రికార్డులు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. నర్సరీ, పల్లెప్రకృతి వనం శ్మశానవాటిక, డంపింగ్‌యార్డు, టీకేపీల నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు. ప్రజలకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని, వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలన్నారు. చెత్త ట్రాక్టర్‌ను గ్రామంలో సక్రమంగా నిర్వర్తిస్తున్నారా లేదా అని ఆమె తెలుసుకున్నారు. ప్రజలు ఇంటి, నల్లా పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జున్, ఏపీవో కృష్ణ, మాజీ సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాల్నె రేవతిగౌడ్, కారోబార్ మురళి, ఫీల్డు అసిస్టెంట్ పాకాల రాజేశ్వర్ పాల్గొన్నారు.

గురుకులాల్లో 5వ తరగతికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 3 : సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025-2026 విద్యా సంవత్సరం 5వ తరగతిలో ప్రవేశాలకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు స్థానిక గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కృతమూర్తి తెలిపారు. శుక్రవారం ఆయనొక ప్రకటన విడుదల చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఆసక్తిగల వారు ఫిబ్రవరి 1వ తేదీ వరకు దరఖాస్తు చేయాలన్నారు. 4వ తరగతి విద్యార్థులు రూ.100 చెల్లించి అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వచ్చే నెల 23న ఐదో తరగతి ప్రవేశాలకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష ఉంటుందన్నారు.

వ్యవసాయ అభివృద్ధి కోసం నాబార్డు సహకారంతో డ్రోన్లు

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రైతులకు డ్రోన్లు అందిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

లింగాలఘనపురం/రఘునాథపల్లి, జనవరి 3 : రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఇందులో భాగంగానే వ్యవసాయ అభివృద్ధి కోసం నాబార్డు సహకారంతో రైతు సంఘాలకు డ్రోన్లను అందిస్తున్నామని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం లింగాలఘనపురం మండలం కుందారంలో రైతులతో మాట్లాడారు. లింగాలఘనపురం, రఘునాథపల్లి మండల కేంద్రాల్లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. వనపర్తిలో నేలతల్లి రైతు ఉత్పత్తి సంఘానికి, జఫర్‌గఢ్ రైతు ఉత్పత్తిదారుల సంఘానికి నాబార్డు సహకారంతో మంజూరైన డ్రోన్లను జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషాతో కలిసి అందించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ పంటల సాగులో డ్రోన్లను వినియోగించడం ద్వారా పురుగుల మందు 30 శాతం ఆదా అవుతుందన్నారు. రైతుల ఆరోగ్యానికి ఇబ్బంది ఉండదన్నారు. ఒక్కో డ్రోన్‌తో 20 ఎకరాల వరకూ పిచికారీ చేసే అవకాశ ముందన్నారు. రైతు సంఘంలోని సభ్యులు ఎకరానికి రూ.400 నుంచి 500 వరకు డ్రోన్‌కు అద్దె చెల్లించాల్సి ఉంటుందన్నారు. డ్రోన్‌కు రూ.7.25 లక్షలు మంజూరు చేశారని, బ్యాంకు రుణం రూ.6 లక్షలు కాగా, సంఘం వాటా ధనంగా రూ.1.25 లక్షలు భరిస్తోందన్నారు. వరంగల్ క్లస్టర్ పరిధిలో 10 మంది డ్రోన్ పైలట్లను ఎంపిక చేసి రూ.54.5 లక్షల ఆర్థిక సాయం అందించామన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని శ్రీహరి అన్నారు. ప్రతి చెరువుకూ గోదావరి జలాలను అందించి గ్రామాలను సస్యశ్యామలం చేస్తామన్నారు. రైతులందరికీ రైతుభరోసాలో పంట సాయం అందిస్తామన్నారు. జనగామ ఆర్డీవో గోపీరాం, డీఏవో రామారావునాయక్, నాబార్డు ఏజీఎం చంద్రశేఖర్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో జలేంధర్‌రెడ్డి, జనగామ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నరసింహులు, నాయకులు పోకల శంకరయ్య, ఏలె మూర్తి, కొత్తకొండ గంగాధర్ పాల్గొన్నారు. రఘునాథపల్లిలో నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ మోహ్సిన్, ఎంపీడీవో శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మారుజోడు రాంబాబు, డీటీ శంకర్, నాయకులు కోళ్ల రవిగౌడ్, లింగాల జగదీశ్‌చందర్‌రెడ్డి, బొల్లం అజయ్, చెంచు రమేశ్, నామాల బుచ్చయ్య, లోనె శ్రవణ్‌కుమార్, బాషుమియా పాల్గొన్నారు.

జనగామలో సావిత్రిబాయి పూలేకు నివాళులర్పిస్తున్న కలెక్టర్

స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తిలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, ఇతర సంఘాల నాయకులు

సావిత్రిబాయి పూలే జీవితం యువతకు ఆదర్శం

జయంతి సభలో కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

తరిగొప్పుల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు సన్మానం

జనగామ చౌరస్తా, జనవరి 3 : మహనీయుల జీవితాలకు యువతకు ఆదర్శమని, సావిత్రి బాయి పూలే నిర్వహించిన సామాజిక సేవ మరువలేనిదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సావిత్రి బాయి పూలే 193వ జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, జడ్పీ సీఈవో మాధురీ షాతో కలిసి 12 మంది మహిళా ఉపాధ్యాయురాళ్లను, ఎంఈవోలను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే తన భర్త మహాత్మా జ్యోతిబా పూలే ద్వారా అక్షర జ్ఞానం పొంది మహిళలకు, అంటరాని వారికి విద్యాబుద్ధులు నేర్పిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రమేశ్, జడ్పీ డిప్యూటీ సీఈవో సరిత, కలెక్టరేట్ ఏవో మన్సూరి, జీసీడీఏ గౌసియా బేగం, బీసీ, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, విక్రమ్, శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌తో పాటు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో సావిత్రబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ త్రిపాల్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జానీనాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో హెచ్ఎం రవీందర్ నేతృత్వంలో సావిత్రిబాయిపూలేకు నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. బొత్తలపర్రెలో పుర ప్రముఖులు సిద్దిరాజు పాఠశాల అభివృద్ధి కోసం మాజీ సర్పంచ్ భూక్యా కమల రవికి రూ.30 వేలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగేంద్రాచారి, కార్యదర్శి భాగ్యలక్ష్మి, పాలెపు విజయ, గాదె జోసఫ్ బేబి, మచ్చ చిరంజీవి, తాటిపల్లి పద్మ,ఆవుల అమర్‌నాథ్, దొంతుల శ్రీనివాస్, పుప్పాల సుమలత, సంధ్య పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆల్వాల నర్సింగరావు, ఆల్వాల రాజు, జోగిరెడ్డి, పాకాల కుమారస్వామి, రాజ్‌కుమార్, అనిల్‌కుమార్, భూమయ్య, శ్రీనివాస్, రవి, సిద్దయ్య, మనోహర్, మల్లయ్య, విజయ్ పాల్గొన్నారు. రామచంద్రాపూర్‌లోని పాఠశాలలో అంగన్‌వాడీ టీచర్ పెరుమాళ్ల సునీతను సన్మానించారు. గోపాల్‌నగర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో సావిత్రిపూలేభాయి జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఐద్వా ఉపాధ్యక్షురాలు కర్రె మమత, కొమ్ము శిరీష, కస్తూరి కవిత, పరమేశ్వరి, స్వప్న, పద్మ, సౌభాగ్య, అనిత పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : ఎమ్మార్పీఎస్ నేతృత్వంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు సావిత్రిబాయిపూలే చిత్రపటానికి నివాళులర్పించారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ బైరపాక జయాకర్ మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే మహిళలకు చదువు నేర్పిన మహనీయురాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొయ్యడ మల్లేశ్, జేరిపోతుల సుధాకర్, సుంచు సురేందర్, కొంరెల్లి, ముప్పిడి శ్రీధర్, రంగు శ్రీనివాస్, విజయ్‌భాస్కర్‌రెడ్డి, మాల్యానాయక్, కొలిపాక మల్లేశ్ పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల : మండలంలోని మాధాపురం ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం నల్ల లలిత నేతృత్వంలో సావిత్రిబాయ్ పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు పూలే జీవితచరిత్రపై ప్రదర్శనలిచ్చారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూలే ప్రిన్సిపాల్ భాస్కర్ మాట్లాడారు. మాధాపురం పాఠశాల ఉపాధ్యాయులు సుర్జీత్, జీవన్, కళాశాల అధ్యాపకులు రాధిక, చైతన్య, రహీమున్నీసా, హరిత, భవానీ, అనురాధ, ప్రశాంతి పాల్గొన్నారు.

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్ : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంకూస్, లచ్చిరాంనాయక్, ఉపాధ్యాయులు, మమత, శ్రీనివాస్, వాసునాయక్, సరోజన, రతన్‌సింగ్, జయరాం, తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : మహిళల్లో చైతన్యం పెంపొందించేందుకు సావిత్రిబాయి ఎంతగానో కృషి చేశారని ఆర్డీవో డీఎస్ వెంకన్న అన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంతో పాటు చాగల్ జడ్పీ హైస్కూల్‌లో ఎంఈవో కొమురయ్య ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థిని అన్నెపు శ్వేత సావిత్రిపూలే వేషధారణ ఆలరించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు దేవీందర్ కౌర్, డీటీలు క్రాంతికుమార్, సునంద, శ్రీప్రియ, ఉపేందర్, శ్రీనివాస్, వంశీకృష్ణ, మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : మండల కేంద్రంలో రజక వృత్తిద